# అభివృద్ధి చేశా..ఓట్లు వేయండి

**ఎన్నికల ప్రచారంలో పద్మారావుగౌడ్**

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్/అడ్డగుట్ట, నవంబర్ 7: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపి, సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయాలని డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు సాధించి వివిధ కీలక అభివృద్ధి పనులను పూర్తి చేశామని చెప్పారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా మంగళవారం తార్నాక డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లోని తార్నాక, చింతల్, కిమ్తీ కాలనీ, నాగార్జుననగర్, ఓల్డ్ డెయిరీ ఫాం, హనుమాన్ నగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు మంగళహారతులు పట్టి పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ప్రజలకు ఉపకరించే అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఆసరా పెన్షన్ల మొత్తాన్ని దశల వారీగా పెంచేలా మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. తుకారాం గేట్ ఆర్‌యూబీ నిర్మించామని పేర్కొన్నారు. సీతాఫల్‌మండి, అడ్డగుట్ట, లాలాపేటలో ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. తార్నాకలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించడంతో పాటు లాలాపేటలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, శైలజ, రాసూరి సునీత, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



↑ ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావు



కారు గుర్తుకు ఓటేయాలని చెబుతున్న పద్మారావు

## కర పత్రాలు పంపిణీ చేస్తూ...

సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ నాయకులు మహ్మద్‌గూడ, షాబాద్‌గూడలోని వ్యాపార కేంద్రాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.గత తొమ్మిదిన్నర ఏండ్లల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్,పద్మారావుగౌడ్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో భగ్గు హన్మంతరావు,చింతకిందిమల్లేష్,మంద జగన్,వినోద్ పాల్గొన్నారు.

## ప్రచార హోరు....పజ్జన్న జోరు..

తార్నాక డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ తనయుడు, బీఆర్‌ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావు గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్ (పెద్దన్న), బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాస్ గౌడ్, ధరమ్ రాజ్ చౌదరి, జాహంగీర్, ఇమ్రాన్, గౌస్, అఫ్రోజ్ ఖాన్‌లు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా తన ఇంటి సమీపంలోకి వచ్చిన పద్మారావుపై పూల వర్షం కురిపిస్తున్న మహిళ



లాలాపేట ఫ్లైఓవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పద్మారావు



గజమాలతో పద్మారావును సన్మానిస్తున్న తార్నాక వాసులు



బీఆర్‌ఎస్ మహిళా నేతలతో కలిసి కారు గుర్తు చూపుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి ←

## రేపు మెట్టుగూడలో ఎన్నికల ప్రచారం

అడ్డగుట్ట, నవంబర్ 7 : డిప్యూటీ స్పీకర్, బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ గురువారం(రేపు) మెట్టుగూడ డివిజన్‌లో ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించనున్నట్లు స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 9న ఉదయం 10 గంటలకు చిలకలగూడ వైట్‌హౌస్ నుంచి ప్రచారం ప్రారంభమవుతుందని, కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## పద్మారావుగౌడ్ ఎన్నికల సిత్రాలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న డిప్యూటీ స్పీకర్, డిప్యూటీ మేయర్ తదితరులు ←



ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావుగౌడ్‌తో కలిసి ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, శైలజ తదితరులు



పద్మారావును కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్న బస్తీ వాసులు హనుమాన్,ప్రభాకర్,వినోద్,గోపి,చిన్నా,శ్రీనివాస్,అఖిల్



కళాకారుల ఆటపాటలను తిలకిస్తున్న పద్మారావు



అడ్డగుట్ట: స్వీట్ షాపు నిర్వాహకులకు కరపత్రాన్ని అందజేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**NOTICE**

**IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.S.No. 920 OF 2023**

**Between:**
Kondiparthy Visweswar Rao ..Plaintiff
**AND**
Smt. K.Hymavathi & others ..Defendants

To,
All concerned ..Defendant No.5

Please take notice that the above named Plaintiff has filed the above suit against the Defendants for Declaration to declare the Plaintiff is the legal heir of Late K.Pitchaiah Chary @ K.Pitchayya Chary in respect of the suit schedule property mentioned hereunder and same is posted to 21-11-2023 for objections of the Defendant No.5. If any person or persons have any objection, right, claim, title or interest over the suit schedule property on behalf of the Defendant No.5 may appear before the above mentioned court on 21-11-2023 at 10:30 A.M. through person or their advocate, otherwise the Hon'ble Court may be pleased to pass an appropriate order in the above case.

**SCHEDULE PROPERTY**

All that undivided 1/2 share in the House bearing No. 6-6-439/1 and 6- 6-439/1/A, on Plot No. B/50, admeasuring 83.33 Sq.yds (out of total land admeasuring 166.66 Sq.yds) consisting of Ground and First floor situated at Gandhinagar, Secunderabad Mandal, Secunderabad under limits of GHMC Secunderabad is bounded by: NORTH: Road, SOUTH: Plot No. B/51, EAST: Plot No. A/17, WEST: Road

**(BY ORDER OF THE COURT)**
**Sd/- P. KAMALAKAR,** Advocate
## 1-1-475/2/1, Gandhinagar, New Bakaram, Hyderabad. CELL No.98850-43415

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my client **Sri DEEPAK AGARWAL, S/o. Late AGARWAL RAGUBEER PRASAD,** aged 45 years, Occ :Business, R/o.H.No. 1-8-54, Venkatrao Colony, P.G.Road, Secunderabad - 500003, has entered into an Agreement of Sale/Purchase with **(1) SMT. SAVITRI SHARMA, W/o. HARI OM SHARMA,** aged 61 years, Occ: House Hold, R/o.960/35, Janatha Colony, Rohtak, Near Sunariachowk, Haryana 124001 **(2) SRI. AKHILESH VATS, S/o. RAMDEV VATS,** aged 30 years, Occ : Business, R/o1431/28, Opp. Bans Gate, Babra Mohalla, Rohtak, Haryana 124001 and **(3) SMT. SHANTA SHARMA, W/o. NARENDER KUMAR SHARMA,** aged 58 years, Occ: House Hold, R/o. H.No. 77, Ward No. 2, Old Housing Board, Bhiwani, Hariyana - 12702. For the purchase of All that the House bearing Nos. 10-1-540/1 (Old No. 23/C) and 10-1-540/1/A, admeasuring 154.66 sq.yds or 129.57 Sq.Mtrs in Survey No. 23-1A situated at East Marredpally, Nehru Nagar, Secunderabad Telangana State, and bounded on the NORTH: By Housing Board Blocks, SOUTH: House No. 10-1-541 belonging to Ratnaiah, EAST: Open Land, WEST: 30'-0" WIDE ROAD. Which has been acquired under testamentary rights, from Smt. Ginno Devi @ Ginnu. If any person or persons having any right, title interest, claims either through succession or through court decrees over the said property shall contact us in person with the relevant documents if any within 7 days from the date of this public notice, else my client will proceed with the sale transaction. There after any claims received shall be treated as invalid.

**Sd/- G. SRINIVAAS GOUD**, ADVOCATE
Off/Resi:-1-3-400, Kavadiguda, Hyderabad.
Cell: 9848888485